విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 14, సెప్టెంబర్ 2024

జిల్లా నిర్మాణ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: జిల్లా నిర్మాణ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి కోరారు. పట్టణంలో ఏపీఎన్జీవో భవనంలో నియోజకవర్గ నిర్మాణ మహా సభ ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు అధ్య క్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి, మాట్లా డుతూ ఈనెల 19, 20 తేదీల్లో కళ్యాణ్ దుర్గంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా మాజీ నాయకులు కొత్రెస్‌లు మాట్లాడుతూ బుడమేరు వాగు పొంగి పొర్లిపోతున్న సమయంలో, విజయవాడ ప్రాంతమంతా సుమారు ఎంతో మంది ప్రజలు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. సింగనూరు, తదితర ప్రాంతాల వాసు లకు సహాయం చేయదలుచు కున్నామన్నారు. ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలని కోరారు. సీపీఐ తాలూకా కార్యదర్శి తిప్పే స్వామి, నరసింహులు, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు కుమార్ నాయక్, ఉప అధ్యక్షుడు సుదీప్ పాల్గొన్నారు.

మొక్కలు నాటకుండానే లక్షల రూపాయలు మింగేశారు

విశాలాంధ్ర-రాప్తాడు: నీరు-చెట్టు పథకం కింద గత వైసీపీ ప్రభుత్వంలో మొక్కలు నాటకుండానే ఆ పార్టీ నాయకులు లక్షల రూపాయలు మింగేశారని ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శించారు. డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకం కింద రైతులకు సుమారు రూ.3 కోట్ల విలువ చేసే పనుల్లో భాగంగా హంపాపురంలో రూ.1 కోటి, గొందిరెడ్డిపల్లి గ్రామంలో రూ.1.20కోట్లు, రామినేపల్లి గ్రామంలో రూ.60 లక్షల పనులు మిషన్ ఫారం పాండ్స్, చిన్న నీటి కుంటలు, చెక్ డ్యామ్‌లు మంజూరు కాగా శుక్రవారం ఎమ్మెల్యే పరిటాల సునీత భూమిపూజ చేశారు. పరిటాల సునీత మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో తొలిసారి ఫారం పాండ్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి వైపు చూస్తున్నాయని, రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు. గతంలో నిధులు పక్కదారి పట్టడంపై వీటిపై అప్పట్లోనే తాము ఫిర్యాదులు చేశామన్నారు. ప్రస్తుతం రైతులు తమ భూముల్లో నీటి నిర్మాణాలు చేపట్టాలన్నారు. స్థలం వృథా అవుతుందని నిర్మాణాలకు ముందుకు రాకపోతే భూగర్భ జలాల విషయంలో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీలు అనురాధ, సుధాకర్ రెడ్డి, ఎంపీడీఓ సాల్మన్, టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ, కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, ఎంపీటీసీలు జాఫర్, మోదుపల్లి రవి, సర్పంచులు మిడతల శీనయ్య, సాకే తిరుపాలు, నాయకులు జయప్ప, మరూరు గోపాల్, సోంభాస్కర్, నంబూరి నాగరాజు, మధు, ప్రతాప్, శ్రీధర్, బాలగొండ మల్లికార్జున, ఉజ్జినేశ్వర్, జయరాముడు ఉన్నారు.

విధులు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా ఉండే వైద్యులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-అనంతపురం: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగులకు సరైన సమయంలో విధులు నిర్వహించకుండా అలసత్వం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యాలకు గురయినప్పుడు వైద్యం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రావడం జరుగుతుందని, విధులు నిర్వహించాల్సిన సమయంలో వైద్యులు లేకపోవడంతో మెరుగైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. కనీసం డ్యూటీ నిర్వహిస్తున్న డాక్టర్ల వివరాలు కానీ ఫోన్ నెంబర్లు అక్కడ లేకపోవడం వల్ల ఎవరిని సంప్రదించాలో అర్థంకాని పరిస్థితి నెలకొందన్నారు. డ్యూటీ నిర్వహిస్తున్న వైద్యులు ఆ సమయంలో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారని, దీనిపై దృష్టి పెట్టాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, సహాయ కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా నాయకులు దేవేంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

// సంక్షిప్త సమాచారం //

కరువు ఆధారిత ప్రణాళిక కింద ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా వేరుశెనగ సాగు చేయనందున రైతులకు కరువు ఆధారిత ప్రణాళిక కింద 80 శాతం రాయితీపై ఉలవలు పంపిణీ చేస్తున్నామని వ్యవసాయాధికారి బీఆర్ శేఖర్ రెడ్డి తెలిపారు. రాప్తాడు రైతు సేవా కేంద్రంలో శుక్రవారం రైతులకు సబ్సిడీపై ఉలవలు పంపిణీ చేశారు. ఉలవలు తీసుకున్న రైతులు తమ పొలాల్లో సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, సర్పంచ్ సాకే తిరుపాల్, జి.రాముడు, బి.ఆంజనేయులు, సి.వెంకటేష్, దండు నరేంద్ర, తలారి శివ పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షులను సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: నూతనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన రాకెట్ల వై.మధుసూదన రెడ్డిని శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సోనియా శీనా, పార్టీ మైనార్టీ విభాగం నాయకులు అబ్బాస్ మాట్లాడుతూ నూతన అధ్యక్షులు మధుసూదన రెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురానున్నట్లు వారు తెలిపారు.

పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా ఎంకే చౌదరి ఏకగ్రీవం

విశాలాంధ్ర-గుత్తి: టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా ఎంకే చౌదరిని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణల ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన న్యాయం ఉంటుందన్నారు. అందులో భాగంగానే ఎంకే చౌదరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎంకే చౌదరిని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శాలువా కప్పి అభినందించారు. అనంతరం టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంకే చౌదరి మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే గుత్తి ఇంచార్జ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

పేకాట స్థావరంపై మెరుపు దాడి

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని నాయనపల్లి క్రాస్‌లో పేకాట స్థావరంపై సీఐ కౌలుట్లయ్య, సిబ్బంది తో మెరుపు దాడి చేశారు. అందిన సమాచారంతో శుక్రవారం పేకాట స్థావరంపై దాడి చేసి రూ.9,100 నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని ఐదు మందిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామన్నారు. శింగనమల, నార్పల, గార్లదిన్నె పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. శుక్రవారం గ్రామంలో స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంపై అవగాహన ర్యాలీని వైద్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తీసుకోకుండా వేడి ఆహార పదార్థాలు భుజించాలన్నారు. జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేష్ హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

లీలావతి ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామం, నగరూరు రోడ్డు సమీపంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్ గురుమూర్తి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తన తండ్రి కార్యక్రమం సందర్భంగా ఈ మంచి కార్యం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి, విక్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి మిత్రులు పుల్లయ్య, రామయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి కార్మిక లోకానికి తీరని లోటు

(07)విశాలాంధ్ర- తాడిపత్రి: ఏచూరి మృతి కార్మిక లోకానికి తీరని లోటని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్యఅన్నారు. స్థానిక రంగప్ప కాలనీలోని సీపీఐ కార్యాలయం నందు శుక్రవారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య, సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల 5 నిమిషాలు మౌనం పాటించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ ప్రజా ఉద్యమ నేత కామ్రేడ్ సీతారాం ఏచూరి తన విద్యాభ్యాసం హైదరాబాదులో పదో తరగతి వరకు సాగిందన్నారు. 1974లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో చేరి వామపక్ష భావజాలంతో పనిచేస్తూ తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించారని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యునిగా పనిచేశారు. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఆయన గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారని తెలిపారు. కామ్రేడ్ ఏచూరి మృతి కార్మిక వర్గానికి, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు, సీపీఐ నాయకులు కృష్ణమాచారి, మహిళా నాయకురాళ్లు రామలక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర- శింగనమల: ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక చేశారు. నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శింగనమల నియోజకవర్గం కమిటీని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా జయ, ఉపాధ్యక్షులుగా నరసింహ, శిరీష, రియాజ్, ప్రవీణ్, నియోజవర్గ కార్యదర్శిగా నవీన్ కుమార్, సహాయకార్యదర్శులుగా మణికంఠ, సాయి, సాయి తేజ నందు, భరత్ కుమార్ నియోజకవర్గ కౌన్సిల్ 81 మంది సభ్యులతోను నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు 31 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన అమలు చేయాలన్నారు. నార్పల మండలంలో ఉన్న పాలిటెక్నికల్ కళాశాలకు హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని, శింగనమల నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం నాయకులు మణి, బాబా ఫక్రుద్దీన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని నంద్యాల రోడ్డు, సీబీ రోడ్డు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద శుక్రవారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య, మండల కార్యదర్శి నాగ రంగయ్యలు కార్యకర్తలతో కలసి హుండీలు చేత ధరించి ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు, ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. రైతు సంఘం నాయకులు నారాయణ రెడ్డి, చిన్న కుళ్ళాయప్ప, ఓబులేసు పాల్గొన్నారు.

మహిళా హోంగార్డుకు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-అనంతపురం: తాడిపత్రిలో హోంగార్డుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన డి.వెంకటసుబ్బమ్మకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ శుక్రవారం రూ.4,39,200 విలువ చేసే చెక్కును అందజేశారు. జిల్లా హోంగార్డుల ఒక రోజు వేతనంలో ఈ మొత్తాన్ని ఇచ్చారు. పదవీ విరమణ పొందిన మహిళకు ఆర్థిక సాయం అందించేందుకు దోహదపడిన జిల్లా హోంగార్డులను ఎస్పీ అభినందించారు. అదనపు ఎస్పీ డీవీ రమణమూర్తి, ఆర్ఐ మధు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకుంటాం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం టీడీపీ కార్యాలయంలో గుత్తి టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయవాడలో వరద బాధితుల కోసం మండల వ్యాప్తంగా నిత్యావసర సరుకులను సేకరించిన వాటిని విజయవాడకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అందుకు కృషి చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలుషిత ఆహారంతో పెను ప్రమాదం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: జంక్ ఫుడ్‌లాంటి కలుషిత ఆహారంతో పెను ప్రమాదంలో మానవాళి ఎన్నో రుగ్మతలకు గురి అవుతూ ఉన్నారని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్న రెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జి మమత ఆధ్వర్యంలో కిమ్స్ సవీర హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫుడ్స్, హోటల్స్‌లో మాంసాహారం, ధూమపానం, మద్యం లాంటి గ్యాస్ట్రిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. రోజు వ్యాయామం, యోగాను తప్పని సరిగా చేయాలని విద్యా ర్థులకు సూచించారు. కిమ్స్ సవీర హాస్పిటల్ డాక్టర్ ఎన్.మహమ్మద్ షాహిద్, ఆచార్య సి.శశిధర్, ఆచార్య జోజిరెడ్డి, డా.క్టర్ నీరజ పాల్గొన్నారు.

కోడూరు శివారెడ్డి మృతి తీరని లోటు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని స్థానిక సంత మార్కెట్ వీధిలో నివాసం ఉంటున్న టీడీపీ నాయకుడు కోడూరు శివారెడ్డి గత కొన్ని రోజులుగా కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు. గురువారం బెంగుళూరు ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన పార్థివాహదేహాన్ని స్వగ్రామం యాడికి మండల కేంద్రంలోని తన ఇంటికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకొన్న మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, కోడూరు శివారెడ్డి పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, కోటి వెంకటరాముడు, అవుకు నాగరాజు, కోట చౌదరి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

జీవో 115కు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల వద్ద శుక్రవారం ప్రభుత్వ వైద్యశాల కాంటాక్ట్ నర్స్, స్టాఫ్ నర్స్‌ల ఆధ్వర్యంలో జీవో నెంబర్ 115కు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ నర్స్, స్టాఫ్ నర్స్‌లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి తాము విధులు నిర్వహిస్తున్నామని, కరోనా సమయంలో తమ కుటుంబాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహించామన్నారు. చాలీ చాలని జీతాలతో, నెలలు తరబడి జీతాలు రాకపోయినా, రోగుల వద్ద తాము నిరీక్షణం విధులు నిర్వహిస్తున్నా మన్నారు. అలాంటి తమకు రెగ్యులర్ చేయకుండా, జీవో నెంబర్ 115 ద్వారా ఏఎన్ఎంలకు రెగ్యులర్ చేయడం ప్రభుత్వానికి సమంజసమేనా అని ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల నర్సులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పీఎంకేవీవై ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని సాయి నగర్‌లోని ఎన్ఏసీ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పీఎంకేవీవై పథకం ద్వారా శిక్షణ పొందుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడడం జరిగింది. ఉద్యోగం ఎక్కడ కావాలి, ఎంత జీతం కావాలి, ఉద్యోగం లోకల్‌లో చేయగలరా, లోకల్‌గా ఉద్యోగం దొరకని పక్షంలో బెంగుళూరు, హైదరాబాదు, చెన్నై వంటి నగరాలలో పనిచేయగలరా అని జిల్లా కలెక్టర్ అడిగారు. అందుకు సమాధానంగా వారు ఉద్యోగ అవకాశం కల్పిస్తే ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజ్ కుమార్, అనంతపురం రూరల్ తహసీల్దార్ హరిబాబు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని బోడాయిపల్లి, వెలమకూరు, ఆలూరు గ్రామాలలో శుక్రవారం గ్రామ సభలు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా గ్రామ సభలకు విచ్చేసిన ప్రజ లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సభలో విన్నవించుకున్న ప్రతి సమస్యను సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతారామ్ ఏచూరి మృతికి పలువురు ఘన నివాళ్లు

విశాలాంధ్ర-కూడేరు: సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, ఆయన మృతికి సంతాపన్ని తెలియజేస్తూ శుక్రవారం కూడేరు మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంనందు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి ఎమర్జెన్సీని ఎదుర్కొని, చివరి వరకు ఎర్ర జెండా ఆధ్వర్యంలో పేదలు, రైతులు, విద్యార్థులు పక్షాన అనేక ఉద్యమాలు చేశారన్నారు. దిక్సూచిగా ఉన్న ఎర్ర సూర్యుడు అస్తమించడం చాలా బాధాకరమన్నారు. సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్.కరీము, వీరప్ప, మల్లేష్ పాల్గొన్నారు.

ఉరవకొండ: సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆ పార్టీ వజ్ర కరూర్ మండల కమిటీ పేర్కొంది. శుక్రవారం వజ్రకరూరు మండల కేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు రంగారెడ్డి, మండల కార్యదర్శి విరుపాక్షి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాప్తాడు: విప్లవ అగ్ని కిరణం కామ్రేడ్ సీతారాం ఏచూరి దివికేగడంతో సీఐటీయూ నాయకులు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం విప్లవ జోహార్లు అర్పించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి 50 ఏళ్లుగా కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడని, ఆయన విప్లవ బాటలో నడుస్తూ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. రైతు సంఘం మండల కార్యదర్శి ఎం.పోతులయ్య మండల అధ్యక్షులు బి. చంద్రశేఖర్ రెడ్డి, సీఐటీయూ నాయకులు బ్రహ్మ, సుబ్బారావు, మధు, పాల్గొన్నారు.

ఈ నెల 20న మండల స్థాయి ఎస్‌జీఎఫ్ ఎంపికలు

విశాలాంధ్ర-రాప్తాడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, అండర్-17 మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే జట్లను ఈనెల 20వ తేదీన రాప్తాడు జెడ్పీ హై స్కూల్లో నిర్వహిస్తామని ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్లు ఎన్.కేశవ మూర్తి, బి.రాజశేఖర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, చెస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్,యోగ క్రీడాపోటీలు ఎంపి కలు జరుగుతాయన్నారు. ఈపోటీల ఎంపికలకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

మహా వృక్షాన్ని తరలించి జీవం పోసిన డిస్కవర్ అనంత గ్రీన్ ఆర్మీ

విశాలాంధ్ర-అనంతపురం: స్థానిక శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ క్యాంపస్‌లో శుక్రవారం దాదాపు 5 దశాబ్దాల కిందట శ్రీ సత్య సాయి బాబా నాటిన రావి మహావృక్షాన్ని అక్కడే క్యాంపస్‌లో మరో చోటికి తరలించి జీవం పోసినట్లు గ్రీన్ ఆర్మీ సభ్యులు గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి ట్రస్ట్ వారు ఈ మహావృక్షాన్ని బ్రతికించాలన్న ఓ సంకల్పంతో గ్రీన్ ఆర్మీని సంప్రదించడం, అందుకు డాక్టర్ గీతా బాల డైరెక్టర్, సత్యసాయి ఇన్స్టిట్యూట్ వారు విద్యార్థులు కలిసి ఈ మహా వృక్షాన్ని మరోచోట నాటే విధంగా నిర్ణయించి, 5 గంటలు జేసీబీలు, క్రేన్లతో ఈ మహా వృక్షాన్ని తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ సభ్యులు శ్రీ సత్య సాయి ట్రస్ట్ రత్నాకర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ సభ్యులు, సత్య సాయి ఇనిస్టూట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లాలో జాబ్ మేళాను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని కోర్టు రోడ్డులోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయంలోని సిబ్బంది వివరాలను, వారు చేసే పనులను, వారుచేసే కార్య క్రమాలను పరిశీలించారు. అప్రెంటిషిప్ యాక్ట్ ఇంప్లిమెం టేషన్ జరగాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సమన్వయంతో అప్రెంటిషిప్ యాక్ట్ ద్వారా ప్రైవేట్ కంపెనీల వారితో సంప్రదించి యువతకి అవకాశం కల్పించే విధంగా జాబ్ మేళాలను ఏర్పాటుచేసి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలో ఉపాధి శిక్షణ కార్యక్రమాలు, జాబ్ మేళాలు, విద్యార్థులలో కోర్సులపై అవగాహన కల్పించే విధంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ వారు సమన్వయం చేసుకొని జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులకు, యువతకు ఉపాధి, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చూడాలన్నారు.

స్వచ్ఛతే భారత్ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: పట్టణంలో స్వచ్ఛతే సేవా కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు ధర్మ తేజ, మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపీ రమేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రత కాపాడుకోవడానికి విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని, నివాస పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛతను కాపాడుకోవాలని వారు సూచించారు. పట్టణంలోని స్వచ్ఛత కోసం ఎల్లవేళల కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ మిషన్లు సాంకేతిక లోపం ఉన్నందున చెత్త సేకరణలో కొంతమేర వెనుకబడి ఉందన్నారు. కరణం ఛిక్కప్ప ఉన్నత పాఠశాలలో నెలకొన్న మౌలిక సదుపాయాలను మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, ధర్మ తేజ, వైపీ రమేష్‌లతో కలిసి ఆ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. సమస్యలను త్వరితగతన తీర్చే విధంగా ఏర్పాట్లు చేయాలని వారు సలహా ఇచ్చారు. టీడీపీ మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ షేక్ శర్మాస్ వలి, మాజీ కౌన్సిలర్ పూజారి ధనుంజయ పాల్గొన్నారు.

వీఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడపత్రి: నందలపాడు గ్రామ రెవెన్యూ సహాయకుడు రామాంజనేయులు సుమారు రెండేళ్ల నుండి పక్షపాతం వ్యాధితో బాధపడుతున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆయన మృతి చెందాడు. మృతుని కుటుంబీకుల ద్వారా సమాచారం తెలుసుకున్న వీఆర్ఏ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ వెంకట రజిని కుమార్, తోటి గ్రామ రెవెన్యూ సహాయకులు, రెవెన్యూ సిబ్బంది పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామ్మూర్తి, వీఆర్వోలు బాష, చంద్రశేఖర్ టైపిస్టు భాను, అటెండర్ జాఫర్, ఊరు చింతల గ్రామ రెవెన్యూ సహాయకులు మూర్తి పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 14, సెప్టెంబర్ 2024

పేదలకు వైద్య సేవలందించడంలోనే నిజమైన సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం లోనే నిజమైన సంతృప్తి ఉందని పట్టణ 36వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ రాయపాటి శివ, వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేట రైల్వే స్టేషన్ రోడ్డులోని సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపాటి శివ, వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ తండ్రి రాయపాటి గంగాధర్ నాయుడు జ్ఞాపకార్థం ఈ శిబిరమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. గుండె నొప్పి, చాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెల్లో మంట కలగడం, చాతి బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చమటలు పట్టడం లాంటి సమస్యలు డాక్టర్ హరీష్‌చే వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో 168 మంది రోగులకు వైద్య చికిత్సలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపాటి శైలజ, కార్యనిర్వాహకులు సురేష్ చౌదరి, మంత్రి ముఖ్య అనుచరుడు హరీష్ కుమార్, పురుషోత్తం గౌడ్, నాగ శేషు నాయుడు, సీబీఎన్ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ/రొద్దం : గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వం లక్ష్యమని, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే పోలవరం, అమరావతి రాజధాని పనులతో పాటు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం రొద్దం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1 కోటి25 లక్షలతో చేపట్టిన రొద్దం-కందు కూర్లపల్లి సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతాహి సేవ కింద పారిశుద్ధ్య మెరుగు కోసం మూడు ట్రాక్టర్లను మండలానికి కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసి విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గ్రామాల స్వరూపాన్ని మార్చాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో సీఎం చంద్రబాబు అక్కడి కలెక్టరేట్లోనే 10 రోజుల పాటు ఉండి, వరద బాధితులకు అన్ని విధాలా సహాయమందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. చంద్రబాబు వల్లే పెద్ద విపత్తు నుంచి బయటపడ్డామన్నారు. జగన్ మాత్రం బురద రాజకీయాలకు పాల్పడ్డారన్నారు. స్వచ్ఛతాహి సేవ ఆంధ్రప్రదేశ్ కింద పారిశుద్ధ్య మెరుగు కోసం మూడు ట్రాక్టర్లను మండలానికి కేటాయించారు. త్వరలో ట్రాలీలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పుట్టపర్తి: విజయవాడలో వరదలతో అల్లాడుతున్న బాధితులకు తనవంతు సాయంగా అనంతపురం ఉమ్మడి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న రూ.2.16లక్షలు అందించారు. సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జెరిపిటి కృష్ణమూర్తితో కలిసి ఆయన శుక్రవారం విజయవాడలో స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు చెక్ అందజేశారు. వరద బాధితుల కోసం రూ.2.16 లక్షలు అందజేసిన టీడీపీ నాయకులు, వడ్డెర సంఘం నేత సిమెంట్ పోలన్నను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. కష్టాల్లో ఉన్న విజయవాడ వాసులకు తనవంతు సాయంగా వడ్డే సిమెంట్ పోలన్న నగదు అందించడం అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వారిలో శ్రీసత్య సాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు వడ్డే పుల్లన్న ఉన్నారు.

సీతారాం ఏచురి మృతికి ఘననివాళ్లు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: కమ్యూనిస్టు యోధుడు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి శుక్రవారం సీపీఐ మండల నాయకులు ఘనంగా నివాళ్లర్పించారు. సీతారాం ఏచూరి గత నాలుగు వారాలుగా ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ముదిగుబ్బలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశంలో వామ పక్ష పార్టీలకు ఒక బ్రాండెడ్‌గా నిలిచిన ఏచూరి నేడు మనతో లేకపోవడం బాధా కరమన్నారు. పార్టీ నాయకులు తిప్పయ్య, కిష్టయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి దాబా కృష్ణ, స్థానిక నాయకులు తుమ్మల చిన్నప్ప, ప్రసాద్ నాయక్, శంకర, గణేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-ఓబుళ దేవర చెరువు: మండల కేంద్రంలోని చెరువు మరువ ప్రాంతంలో నివాసం ఉంటున్న శ్రీనివాసులు (50) శుక్రవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కర్ణాటక టీబీ క్రాస్‌కు చెందిన శ్రీనివాసులు, బోయ శివమ్మను వివాహం చేసుకొని అత్తారింట్లోనే ఇల్లరికంగా ఉండి పోయాడు. కూలి పనులతో జీవనం సాగిస్తున్నారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైయ్యాడు. దీంతో మనోవేదనకు గురై, ఇంట్లో ఎవరులేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించి, పోలీసులు కేసు నమోదు చేశారు.

ఘనంగా వినాయకుడి నిమజ్జనం

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలోని ఎస్సీ దళిత కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడి గత ఏడు రోజులుగా వివిధ రకాల పూలు పండ్లతో పూజించి ఉండ్రాళ్లతో పూజలు నిర్వహించారు. అనంతరం శుక్రవారం ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ యువకులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా దళిత కాలనీలో తమ పెద్దలతో పాటు తాము విఘ్నేశ్వర స్వామికి ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా మంటపం ఏర్పాటు చేసి స్వామివారి కృపాకటాక్షాలు పొందుతామన్నారు. నిత్య అన్నదానం నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక మండలిలో నాట్య ప్రదర్శన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఈ నెల 15న సాయంత్రం 6 గంటలకు కూచిపూడి కళా కేంద్రం ధర్మవరం వారిచే రంగ ప్రవేశంలో భాగంగా 8 మంది చిన్నారులచే నాట్య ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు గురువు నటరాజ కృష్ణమూర్తి, స్థానిక గురువు కీర్తన తెలిపారు. కూచిపూడి కళా కేంద్రంలో రంగ ప్రవేశం నాట్య కోర్సులో 8 మంది చిన్నారులు రెండేళ్లు శిక్షణ పొందారన్నారు. ఈ రంగ ప్రవేశం నాట్య కోర్సు పూర్తి అయిన సందర్భంగా వారి ప్రతిభను ప్రదర్శించేందుకే ఈ నాట్య ప్రదర్శనను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శన కార్యక్రమం నటరాజ కృష్ణమూర్తి-అనంతపురం వారిచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనాటి ప్రదర్శనలో కూచిపూడి, భరతనాట్యం, ఫోక్ నాట్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు. కావున పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గల ప్రజలందరూ ఈ నాట్య ప్రదర్శనను తిలకించి, తమ ఆశీస్సులను అందజేయాలని వారు కోరారు.

పట్టణంలో హోటళ్ల తనిఖీ

విశాలాంధ్ర-పుట్టపర్తి: పట్టణంలో నిర్వహిస్తున్న హోటళ్లను మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద తనిఖీ చేశారు. పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఉన్న పలు హోటళ్లలోకి వెళ్లి ఇడ్లీ వండడానికి సిద్ధంగా ఉన్న పాత్రలపై ప్లాస్టిక్ పొరలను వాడడానికి సిద్ధం చేసినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్‌కు బదులు పలచటి దుస్తులు వాడాలని హోటల్ యజమానికి సూచించారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు సత్యసాయిబాబా సమాధి దర్శనార్థం వస్తుంటారని, వారికి ఆటంకాలు కలిగించకూడదని తెలిపారు. హోటల్ నిర్వాహకులు, దుకాణదారులు రోడ్లపై ఇష్టానుసారంగా వ్యర్థ పదార్థాలు వేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

జోరుగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డీటి మైదానంలో అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రతిస్పర్థాత్మకంగా కొనసాగాయి. 9వ రోజు జరిగిన మూడు మ్యాచ్లో ఆరు జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మొదటి మ్యాచ్ ఉజ్వల్ హిందూపూర్ టీంకి ఇండియన్ 11 కేటీసీ టీం మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో ఉజ్వల్ హిందూపూర్ టీం మీద ఇండియన్ 11 కెటిసి టీం 3 వికెట్ల తేడాతో గెలుపొందింది అని తెలిపారు. తదుపరి రెండవ మ్యాచ్ మేడపురం కింగ్స్ టీంకి స్టార్ 11 టీంకి మధ్య జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్లో మేడపురం కింగ్స్ టీం మీద స్టార్ 11 టీం 5 వికెట్ల తేడాతో గెలుపొందిందినట్లు తెలిపారు. మూడవ మ్యాచ్ ఎగ్‌రైస్ పీటీపీ టీంకి ఇండియన్ 11 కేటీసీ టీం మధ్య జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్లో ఎగ్ రైస్ పీటీపీ టీం మీద ఇండియన్ 11 కేటీసీ టీం 8 వికెట్ల తేడాతో గెలుపొందిందని తెలిపారు. ఈ 3 మ్యాచుల్లో తమ ప్రతిభను చూపిన ఇండియన్ 11 కెటిసి టీం గణేష్ రాయ్‌కి రెండుసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకోవడం జరిగిందన్నారు. స్టార్ 11 టీం గోవర్ధన్‌కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది అని, అనంతరం ఇండియన్ 11 టీంకి స్టార్ 11 టీంకి 16వ తారీఖు అనగా సోమవారం ఫైనల్ మ్యాచ్ జరగనున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ కుమార్, మంత్రి పీఏ మల్లికార్జున, విశ్వనాథ్, నాయకులు బిల్లి శీన, నందా నాయక్, మిర్యాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కరాటే అనే క్రీడారంగంలో మరింత ఉన్నత స్థాయికి విద్యార్థులు చేరుకోవాలని హెడ్మాస్టర్ మేరీ వరకుమారి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేట పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సబ్ జూనియర్ కేటగిరిలో గవ్వల యువ సంధ్య-28 కేజీ విభాగంలో వెండి పతకముతో పాటు రూ.3 వేలను హెడ్మాస్టర్ అందజేశారు. కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ నాగ లింగారెడ్డి పర్యటించారు. ఈ క్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్ రెడ్డితో కలసి ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ ఆగష్టు ఒకటో తేదీన మడకశిర మండలం గుండుమల గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి గుడిబండ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు. స్పందించిన చంద్రబాబు నాయుడు వెంటనే అధికారంలో ఆదేశించారు. ఈ క్రమంలో శుక్రవారం కడప ఆర్జేడీ నాగలింగారెడ్డి పర్యటించి డిగ్రీ కళాశాల అవసరమైన స్థల పరిశీలన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బేగారపల్లి నాగరాజ, హేమలత, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దన కుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మాజీ ఆస్పత్రికి కమిటీ చైర్మన్ లాయర్ శివకుమార్, నాయకులు దుర్గేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరామప్ప, తిమ్మలాపురం భీమరాజు, బళ్లేకట్టే ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మత్తు చేపట్టిన అధికారులు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని బీటీ పల్లి గ్రామంలో గురువారం విశాలాంధ్ర సంచికలో పారిశుద్ధ పనులు చేపట్టండి అనే కథనా నికి అధికారులు స్పందిం చారు. శుక్రవారం గ్రామంలో అధికారు లు పర్యటించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని మురికి కాలువలను శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం గ్రామంలోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవిందప్ప, సర్పంచ్ రంగస్వామి, మాజీ వైస్ ఎంపీపీ బసవరాజు స్థానిక నాయకుడు రాజన్న, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం కమిటీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గాంధీ నగర్‌లోని చౌడేశ్వరి తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో పట్టణ కుల బాంధవుల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశం లో తొగట వీర క్షత్రియ సంఘం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఇందులో పట్టణ అధ్యక్షుడిగా గుద్దిటి రాము, ప్రధాన కార్యదర్శిగా గూడా పుల్లయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. తదుపరి తోకటవీర క్షత్రియ కుల బాంధవులు, సంఘం నాయకులు నూతన కమిటీ వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన కమిటీ వారు మాట్లాడుతూ తొగట వీర క్షత్రియ సంఘంకు నిరంతరం కృషి చేస్తూ అభివృద్ధి బాటలో నడుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ కుల బాంధవులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతి బాధాకరం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని పాలసముద్రం గ్రామంలో సీపీఐ(ఎం)లో ఆ పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి కొండా వెంకటేశులు, స్వర్ణలత అధ్యక్షతన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీల పోరాటాలకు ఆకర్షితులై తుది శ్వాస వరకు సీపీఐ(ఎం) అభివృద్ధి కోసం సేవ చేశారని కొనియాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నరసింహ పల్లి ఆంజనేయులు, కేవీపీఎస్ మండల నాయకులు భాస్కర్, రామాంజనేయులు, గంగాధర్, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు నంజుండప్ప, ప్రదీప్, లక్ష్మీ దేవమ్మ, అచ్చమ్మ, రాజేశ్వరి, సుజాతమ్మ, రత్నమ్మ, నూరమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

టౌన్ బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో టౌన్ బ్యాంక్ అభివృద్ధికి సభ్యులు సహకరించాలని బ్యాంక్ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. వీరి ఆధ్వర్యంలో బ్యాంకు నందు మహాజన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి కృష్ణానాయక్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 2023-24 సంవత్సరపు వార్షిక ఆడిట్ రిపోర్టును ఆమోదించడం కొరకు సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సభ్యులందరూ బ్యాంకుకు వచ్చి డివిడెంట్ మొత్తాన్ని తీసుకోవాలని తెలిపారు. బ్యాంకు కార్యదర్శి సుధీర్ నాథ్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రహరిగోడ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - హిందూపురం : పరిగి మండలం కోడిగేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మానానికై రూ.15 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను భూమిపూజ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. మండల పంచాయతీ పరిధిలోని నాయకులు, అధికారులతో కలసి భూమిపూజ నిర్వహించారు. అనంతరం పరిగి మండలకేంద్రంలో నూతన అంగనవాడి కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించారు. నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దాతల సహకారంతోనే భోజనం పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: దాతల సహకారంతోనే విద్యార్థినీలకు భోజనాన్ని పంపిణీ చేస్తున్నామని కళాశాల చైర్మన్ బండి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గత కొన్నేళ్లుగా దాతల సహకారంతో ఈ కార్యక్రమం నడుస్తోందని, ఇందులో భాగంగానే ఈ ఏడాది సైతం దాతల సహకారంతో భోజనమును పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 450 మంది విద్యార్థినీలకు కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర- గుడిబండ: గుడిబండ గ్రామ పంచాయతీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా ప్యారేజన్ సాబ్ విధులు నిర్వహించే వాడు. గత రెండు నెలలుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ బెంగళూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం ఈ విషయం తెలుసుకున్న మడకశిర వైసీఈపీ ఇన్చార్జి ఈరలక్కప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, స్థానిక సర్పంచ్ జీబీ కర్ణాకర్ గౌడ్, సీసీ గిరి, సర్పంచ్ డీఎల్ యంజార్ గౌడ్, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ క్రమంలో వైకాపా యువ నాయకుడు యువరాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

// సంక్షిప్త సమాచారం //

ట్రాక్టర్లు పంపిణీ చేసిన మంత్రి..

విశాలాంధ్ర-రొద్దం: స్వచ్ఛ భారత్ ద్వారా మండలంలోని కలిపి, నారానాగేపల్లి, దొడగట్ట పంచాయతీలకు మూడు ట్రాక్టర్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. అనంతరం ఆమె మీడియా మాట్లాడుతూ దేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించండి, గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే, రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. వాహనాలను జాగ్రత్తగా, ఉపయోగకరంగా వాడుకోవాలని సూచించారు. ఇప్పటికే నగరాలు, పట్టణాల్లో ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని, గ్రామాల్లో ఇది పూర్తి స్థాయిలో జరగాలన్నారు. గ్రామాల్లో ఎవరు అడుగుతారని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తే,అది మనకే హాని చేస్తుందన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళ్లు..

విశాలాంధ్ర-ధర్మవరం: కామ్రేడ్ సీతారాం ఏచూరికి సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్‌హెచ్ బాష, మారుతి, జేవీ రమణ, పెద్దన్న, సీఐటీయూ నాయకులు అయ్యుప్ఖాన్ ఆదినారాయణ మాట్లాడారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశలోనే ఉద్యమంలోకి అడుగు పెట్టడం జరిగిందని, దేశంలోని ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో వారికి వారే సాటి అని తెలిపారు. వారి ఆశయ సాధనాల కొరకు అందరూ కృషి చేయాలని తెలిపారు. కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి హరి అంగన్వాడీ వర్కర్స్ నాయకులు చంద్రకళ, దీన, వనజ, అరుణా, స్వర్ణలత వసుధాంజలి, మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు బాబు, ముకుంద, లక్ష్మీ, ఓబులేసు, టాటా ఏస్ యూనియన్ నాయకులు సుబ్రహ్మణ్యం, కుల్లయప్ప, ప్రభు పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ..

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల డిప్యూటీ తహశీల్దారుగా శుక్రవారం జగన్నాథ్ బాధ్యతులు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గతంలో కదిరి రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేశానని, అక్కడి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చానని తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం..

విశాలాంధ్ర-అమడగూరు: మండల విద్యుత్ వినియోగదారులకు నేడు కుటాగుళ్ల 132/33 కేవీసబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల కారణంగా అమడగూరు మండలంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ నాయక్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం..

విశాలాంధ్ర-కదిరి: రూరల్ పరిధిలోని ఎరుకల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 1949లో సెప్టెంబర్ 14న హిందీ భాషను జాతీయ భాషగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. కబీర్దాస్, తులసీదాస్, మీరాబాయి, ప్రేమ్ చంద్ లాంటి గొప్ప కవులు హిందీ భాషలో రచనలు, పద్యాలు రచించి ప్రపంచానికి మంచి సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. ముందుగా హిందీ మహా కవుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, గీతాలు అలరించాయి.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు..

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలంల అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు విజయలక్ష్మి, భక్తవత్సలం, వక్తలు ప్రసంగిస్తూ విద్యార్థులు ఎవరయితే కళాశాల విద్యను ఇష్టపూర్వకంగా కష్టపడి చదువుతారో అటువంటివారు ఉన్నత శిఖరాలనుఅధిరోహిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలతో చదివి ఉన్నత కలలను నెరవేర్చేలా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆజాద్, జునీద్ బాష, నంద గోపాల్, అరవింద్, కవిత, హరీష్ బాబు, రఘునాథ రెడ్డి, బాల మోహన్, లక్ష్మీదేవి, శ్వేత, ఆర్షియ, నౌరీన్, సుహాసిని పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి..

విశాలాంధ్ర-హిందూపురం: పట్టణంలోని ఎస్పీఆర్ బ్యాడ్మిటిన్ అకాడమీ నందు రాష్ట్ర సబ్ జూనియర్ అండర్-15 బాలురు, బాలికల చాంపియన్ షిప్ విజేతలకు శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత బహుమతులు అందజేశారు. బ్యాట్మిటన్ అస్సోసియేషన్ ప్రెసిడెంట్ బుగ్గయ్య చౌదరితోపాటు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి



విశాలాంధ్ర-ధర్మవరం: క్రీడలు శారీరక దృఢత్వమును పెంచుతూ చక్కటి ఆరోగ్యాన్ని ఇవ్వ డం జరుగుతుందని మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫిజికల్ డైరెక్టర్లు రఘునాథరావు, నాగేంద్ర, నారాయణ స్వామి, ప్రతాప్ సరళలు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి స్కూల్ క్రీడలను అథ్లెటిక్స్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ విజేతలైన వారిని నియోజకవర్గస్థాయిలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. అండర- 14 బాలురు 100 మీటర్స్‌లో ప్రథమ మహమ్మద్ ఆసిఫ్, ద్వితీయ గౌతమ్, షార్ట్ పుట్ లో ప్రథమలో మహమ్మద్ ఆసిఫ్, ద్వితీయలో మల్లికార్జున, హాయ్ జంపులో ప్రథమలో విక్రాంత్, ద్వితీయ లో అఫ్జల్ మొహర, అండర్-17లో బాలురులలో హై జంప్ ప్రథమలో కిరణ్ కుమార్, ద్వితీ యలో లక్ష్మీనరసింహ, షార్ప్టుట్లో ప్రథ మలో రోహిత్, ద్వితీయలో రామ్ తేజ, 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథ మలో కృష్ణ తేజ, ద్వితీయలో జయంత్, అండర్- 14 బాలికల విభాగంలో నోరు మీటర్ల పరుగు పందెంలో ప్రథమలో శాలిని, ద్వితీయ లో గోపీచందన, డిస్కు త్రోలో ప్రథమలో మౌనిక, ద్వితీయ లో జోష్ణ, అండర్ -17 బాలికల విభాగంలో నోరు మీటర్ల పరుగు పందెంలో ప్రథమలో వైష్ణవి, ద్వితీయ లో నవ్య, డిస్కు త్రోలో ప్రథమలో దాత్రి రెడ్డి, ద్వితీయలో స్పందన రావడం జరిగిం దని తెలిపారు.

కార్పొరేట్ స్థాయి బ్యూటీపార్లర్‌ను రద్దు చేయండి



విశాలాంధ్ర-పుట్టపర్తి: మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటకనాగేపల్లి వద్ద కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న బ్యూటీ పార్లర్‌ను వెంటనే నిలిపివేయాలని పుట్టపర్తి నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రహ్లాదకు, చైర్మన్ ఓబుల పతిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రులు, తాత, ముత్తాతల నుండి వారసత్వంగా సంక్రమించిన కుల వృత్తిని ఆధారంగా చేసుకొని, పట్టణంలో చిన్న చిన్న సేవింగ్ సెలూన్ షాపులు ఏర్పాటు చేసుకొని, దాదాపు 150 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. పట్టణంలో నాయి బ్రాహ్మణుల జీవనోపాధిపై దెబ్బకొట్టే విధంగా కార్పొరేట్ స్థాయిలో బ్యూటీ పార్లర్ పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు మీసాల శ్రీనివా సులు, గోపి, నాగరాజు ,రమణ, శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 14, సెప్టెంబరు 2024

నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున జరగాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం జిల్లాలో నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున జరగాలని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ మిషన్ సామర్థ్యం పెంపుందేలా చూడాలని, శిక్షకులు మరియు ట్రైనీల శిక్షణను పెద్ద ఎత్తున జరిగేలా చూడాలన్నారు. సంకల్ప, పీఎం విశ్వకర్మ, తదితర కార్యక్రమాలనుపై చర్చించి జిల్లా

నైపుణ్య అభివృద్ధికి ప్రణాళికను తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రధానమంత్రి కౌశల్య వికాస యోజన పథకం సంకల్ప ద్వారా ఎక్కువమందిని శిక్షణ ఇచ్చేటట్లు, సెంటర్లు పెంచే విధంగా చూడాలని తెలిపారు. ఈ కమిటీలోని సభ్యులందరికీ జిల్లా నుండి మంచి నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున జరగాలన్నారు. పరిశ్రమ శాఖ, జన శిక్ష సంస్థాన్, స్కిల్ ఫోక్స్ శిక్షణలు పెట్టాలని, జిల్లా జిల్లాస్థాయిలో వర్క్ షాప్‌లు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజ్ కుమార్, డీఆర్డీఏ పీడీ ఓబులమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, డీటీడబ్ల్యూఓ రామాంజనేయులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, పాలిటెక్నిక్, ఐటీఐ ప్రిన్సిపాళ్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

కొడిమి జర్నలిస్టుల కాలనీలో దురాక్రమణలపై చర్యలు తీసుకుంటాం

ఎస్పీ జగదీష్

విశాలాంధ్ర-అనంతపురం: కొడిమి జర్నలిస్టుల కాలనీలో జరుగుతున్న దురాక్రమణలు, కాలనీలో తాగునీటి మోటార్ల వైర్లు కట్ చేయడం, పైపులు ధ్వంసం చేయడంపై యూనియన్ జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ నేతృత్వంలో జర్నలిస్టులు ఎస్పీ జగదీష్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో దురాక్రమణలు జరగకుండా చూడాలని, రాత్రి వేళలో తాగునీటి బోర్ల వైరింగ్ కట్ చేయడం, పైపులు ధ్వంసం చేస్తున్న వారిపై నిఘా వుంచి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కాలనీలో ఉంటున్న విజయరాజ్ ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని, రాత్రి కూడా ఇలాంటి ఘటన జరగడం వెనుక అతని ప్రమేయం ఉందా అన్న అనుమానం వ్యక్తం చేశారు. దీనికి ఎస్పీ జగదీష్ స్పందించి కొడిమి జర్నలిస్టు కాలనీలో దురాక్రమణ చేస్తున్న వారిపై, తాగునీటి బోర్ల వైరింగ్ కట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్‌తోపాటు, యూనియన్ నేతలు చౌడప్ప, ప్రభాకర్ నాయుడు, మార్కండేయులు, కేపీ

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న జర్నలిస్టులు

కుమార్, రామాంజనేయులు, ఎన్.జయరాములు, లోకరాజ్, పూలశెట్టి చలపతి, డేవిడ్, గుత్తి ఆనంద్, గాజుల నాగభూషణం, ప్రకాష్, సాక్షి మురళి, శ్రీనివాసులు, మల్లేష్, భూమిరెడ్డి, హెూన్నూరుతో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సీఐ రాజశేఖరరెడ్డికి సన్మానం..

విశాలాంధ్ర-పామిడి: సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన రాజశేఖరరెడ్డి ఈనెల 5న జిల్లా ఎస్పీ కార్యాలయంలో వీఆర్‌కు బదిలీ అయ్యారు. దీంతో వైసీపీ ఇన్చార్జ్, గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులోని రహమత్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ తాను పామిడిలో సిఐగా విధులు నిర్వహించిన వ్యవధిలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీలనాయకులు, ప్రజలు, ప్రజాసంఘాలు ఎంతో గౌరవించారని, సహకరించారని వారందరికీ ప్రత్యేక అభివందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇంచార్జ్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, మండల కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, బొల్లు వెంకటరామిరెడ్డి, జోజోడె కుమార్, సర్పంచులు మూలి నాగేశ్వరరెడ్డి, చంద్ర శేఖరరెడ్డి, నారాయణస్వామి యాదవ్, రామ్మోహన్ రెడ్డి, రమణారెడ్డి, ముత్యాలరెడ్డి, నరసింహ, నాగచంద్రుడు, వెంకటేషునాయక్, రామకృష్ణారెడ్డి, పార్వతీ

శ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, టీ.క్రిష్ణారెడ్డి, ఆర్సి, దేవుడు, గౌరప్ప, ఓబిళేసు, రమేష్, మీసల రామచంద్ర, సుధాకర్, రజాక్, గొర్లసుంకన్న, బబ్లూ, రామాంజి పాల్గొన్నారు.

17న అగళిలో కంటి ఉచిత వైద్య శిబిరం..

విశాలాంధ్ర - అగళి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆర్డీటీ ఆడిటోరియంలో ఈ నెల 17న మంగళవారం ఉదయం 8 గంటలకు బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యాధికారులు కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని, ఉచిత కంటివైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. మండలంలో ప్రత్యేక వాహనం ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యాధికారులు కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని, కంటి జబ్బు వున్న వారు శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోజు ఉదయం 8 గంటలకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎంఎస్ రాజులచే ప్రారంభమయ్యే ఈ వైద్యశిబిరం మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందని వివరించారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించండి

అభిప్రాయాలు పంపాలని క్యూఆర్ కోడ్ పత్రాలుతో ముస్లింలు

విశాలాంధ్ర-ఉరవకొండ: వక్ఫ్ ఆస్తులు కాపాడుకోవడానికి వక్ఫ్ సవరణ బిల్లును ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని శుక్రవారం ఉరవకొండలో ముస్లింలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముస్లిం సమాజం మీద కుట్రపూరితంగా తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు 2024ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ బిల్లు పాస్ అయితే వక్ఫ్ ఆస్తులు చేజారి పోతాయని, ముస్లింలు అందరూ ఐక్యమత్యంతో ఈ బిల్లును వ్యతిరేకించి తమ అభిప్రాయాలను పంపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ నాయకులు రహంతుల్లా, ఇండియన్ ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ నాయకులు లాలు మత పెద్దలతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ఈ-క్రాప్ నమోదు చేయాలి..

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే మూడు రోజులపాటు ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయశాఖ అధికారులంతా గ్రామాల్లో ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో రెండు జిల్లాల వ్యవసాయ శాఖ జేడీలు, ఇతర ముఖ్య అధికారులతో ఆమె శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ ఖరీఫ్‌లో వర్షాలు సరిగా కురువక వేరుశనగ, కంది, ఆముదం వంటి పంటలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి రైతుకు పంట నమోదు అన్నది చాలా ముఖ్యమని, పార్టీలకతీతంగా రైతులు సాగుచేసిన ప్రతి పంటకు ఈ-క్రాప్ నమోదు కావాలని ఆదేశించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు.

నులిపురుగుల నివారణ పోస్టర్ల విడుదల..

విశాలాంధ్ర-రాప్తాడు: ఈనెల 17వ తేదీన జరగనున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేద్దామని ఎంపీడీఓ సాల్మన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నులిపురుగుల నివారణ పోస్టర్లను విడుదల చేశారు. ఆల్బెండజోల్ మాత్రలు అన్ని పాఠశాలలకు సరఫరా చేశామని, ఈ మాత్రలు 1-19 వయసు పిల్లలందరికి అదే రోజు వేయాలని వైద్యాధికారి శివకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంఈఓ, ఈఓఆర్డీ నరసింహారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రత్నాబాయి, సీహెచ్ఓ శివప్రసాద్, ఏఎస్ఓ, సీనియర్ అసిస్టెంట్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాడుతాం

జీవో నెంబర్ 115 రద్దు చేయాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: గత కొన్నేళ్లుగా తమ సమస్యల కోసం పోరాడుతున్నామని, ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాడుతామని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ప్లకార్డులతో ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 115 ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ నర్సులను, తక్షణమే రెగ్యులర్ చేయాలనివారు డిమాండ్ చేశారు. మా సమస్యను త్వరితగతన పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిరత్నమ్మ, జ్యోతి, గంగమ్మ, సువర్ణ, స్వప్న, శ్యామలతదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలంల అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు విజయలక్ష్మి, భక్తవత్సలం, వక్తలు ప్రసంగిస్తూ విద్యార్థులు ఎవరయితే కళాశాల విద్యను ఇష్టపూర్వకంగా కష్టపడి చదువుతారో అటువంటివారు ఉన్నత శిఖరాలనుఅధిరోహిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలతో చదివి ఉన్నత కలలను నెరవేర్చేలా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆజాద్, జునీద్ బాష, నంద గోపాల్, అరవింద్, కవిత, హరీష్ బాబు, రఘునాథ రెడ్డి, బాల మోహన్, లక్ష్మీదేవి, శ్వేత, ఆర్షియ, నౌరీన్, సుహాసిని పాల్గొన్నారు.

మండల సమైక్య అకౌంటెండ్‌గా నియామకం

విశాలాంధ్ర-అమడగూరు: అమృత మండల సమాఖ్య వెలుగు అకౌంటెంట్గా పూలుకుంటపల్లి గాయత్రి శుక్రవారం వెలుగు ఏపీఎం గోపాల్ ఆధ్వర్యంలో బాధ్యతులను చేపట్టారు. వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు తనకు ఈ అవకాశం కలిగించినందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకాన్ని వమ్ముచేయకుండా మండలంలోని ప్రతి మహిళకు అందు బాటులో ఉంటూ మండలవెలుగు సిబ్బందికి మంచి పేరు తీసుకొస్తానన్నారు.

పౌష్టిక ఆహారమే శ్రీరామరక్ష

విశాలాంధ్ర-బుక్కపట్నం: పౌష్టిక ఆహారమే పిల్లలకు శ్రీరామ రక్ష అని ఐసీడీఎస్ సూపర్వైజర్ కౌసల్య సాయి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రాసింపల్లి తాండ గ్రామంలో పౌష్టికార మాసోస్తవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పౌష్టి కారం అందించాలని, పౌష్టికాహారమే వారి ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి సవిత..

విశాలాంధ్ర-హిందూపురం: హిందూపూర్ పట్టణంలోని ఎస్‌పీఆర్ బ్యాడ్మింటన్ అకాడమీలో రాష్ట్ర సబ్ జూనియర్ అండర్-15 బాలురు, బాలికల చాంపియన్ షిప్ విజేతలకు శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత బహుమతులు అందజేశారు. బ్యాట్ మిటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుగ్గయ్య చౌదరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలు పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల : పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను కార్యాలయంలో ఉంచేందుకు టీడీపీ ఆధ్వర్యంలో మంత్రి సవిత ఆదేశాల మేరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, మహేంద్రజ్ కమ్మవారిపల్లి ప్రసాద్, వెంకటేష్, పూల రుద్ర, నాగేంద్ర తదితరులు మండల విద్యాధికారి గోపాల్‌కు అందజేశారు.

గంగమ్మ దేవి ఆలయ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం, నిమజ్జనం

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలో ఏడు రోజుల తర్వాత వినాయకుని నిమజ్జనం కార్యక్రమం అంగర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకంఠపురం గంగమ్మ దేవి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ దేవి ఆలయ ట్రస్ట్ సభ్యులు అశ్వ తప్ప, నేతప్ప, ఆదినారాయణప్పా, తిమ్మరాజు, రామాంజి పాల్గొన్నారు.

జీవో 115కు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల వద్ద శుక్రవారం ప్రభుత్వ వైద్యశాల కాంటాక్ట్ నర్స్, స్టాఫ్ నర్స్‌ల ఆధ్వర్యంలో జీవో నెంబర్ 115కు వ్యతిరేకం గా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భం గా కాంట్రాక్టర్ నర్స్, స్టాఫ్ నర్స్‌లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి తాము విధులు నిర్వహిస్తున్నామని, కరోనా సమయంలో తమ కుటుంబాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహించామన్నారు. చాలీచాలని జీతాలతో, నెలలు తరబడి జీతాలు రాక పోయినా, రోగుల వద్ద తాము నిరీక్షణం విధులు నిర్వహిస్తున్నామన్నారు. అలాంటి తమకు రెగ్యులర్ చేయకుండా, జీవో నెంబర్ 115 ద్వారా ఏఎన్ఎంలకు రెగ్యులర్ చేయడం ప్రభుత్వానికి సమంజ సమేనా అని ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల నర్సులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురం జిల్లాలో జాబ్ మేళాను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా చూడాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని కోర్టు రోడ్డులోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయంలోని సిబ్బంది వివరాలను, వారు చేసే పను లను, వారుచేసే కార్య క్రమాలను పరిశీలించారు. అప్రెంటిషిప్ యాక్ట్ ఇంప్లిమెం టేషన్ జరగాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సమన్వయంతో యువతకి అవకాశం కల్పించాలని సూచించారు.

ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర- శింగనమల: ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక చేశారు. నార్పల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శింగన మల నియోజకవర్గం కమిటీని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా జయ, ఉపా ధ్యక్షులుగా నరసింహ, శిరీష, రియాజ్, ప్రవీణ్, నియోజవర్గ కార్యద ర్శిగా నవీన్ కుమార్, సహాయకార్యదర్శులుగా మణికంఠ, సాయి, సాయి తేజ నందు, భరత్‌కుమార్ నియోజకవర్గ కౌన్సిల్ 81 మంది సభ్యులతోను నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు 31 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

పట్టణంలో హెూటళ్లు తనిఖీ..

విశాలాంధ్ర-పుట్టపర్తి: పట్టణంలో నిర్వహిస్తున్న హెూటళ్లను మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద తనిఖీ చేశారు. పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఉన్న పలు హెూటల్లోకి వెళ్లి ఇడ్లీ వండడానికి సిద్ధంగా ఉన్న పాత్రలపై ప్లాస్టిక్ పొరలను వాడడానికి సిద్ధం చేసినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్‌కు బదులు పలచటి దుస్తులు వాడాలని హెూటల్ యజమానికి సూచించారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు సత్యసాయిబాబా సమాధి దర్శనార్థం వస్తుంటారని, వారికి ఆటంకాలు కలిగించకూడదని ఆయన తెలిపారు. హెూటల్ నిర్వాహకులు, దుకాణదారులు రోడ్లపై ఇష్టానుసారంగా వ్యర్థ పదార్థాలు వేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

ఏచూరికి ఘన నివాళులర్పించిన సీఐటీయూ నాయకులు

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ ఆవరణంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి కార్మికులు, కార్మిక సంఘం నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, కేశవ మాట్లాడుతూ సీతారం ఏచూరి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కేశవ, కో కన్వీనర్ మాబాషా, బావయ్య, అంగన్వాడి కార్మికులు కిష్టమ్మ, సరళమ్మ, కవిత, తులసి, మమత, అరుణమ్మ, కల్పనా, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలో నిర్వహిస్తున్న శోభయాత్ర, వినాయక ఊరేగింపు కార్యక్రమాలు నిమజ్జనం ఘనంగా జరిగాయి. ఏడు రోజుల తర్వాత వినాయకుని నిమజ్జనం కార్యక్రమం మేళ తాళాలతో, గుడ్డం కోనేరులో ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జిల్లా ఎస్పీ వి.రత్న బందోబస్తు ఏర్పాట్లును అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డీఎస్పీ, కేవీ మహేష్, ఎస్బీ సీఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సీఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం, జనార్ధన్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించండి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పీఎంకేవీవై ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని సాయి నగర్‌లోని ఎన్ఏసీ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పీఎంకేవీవై పథకం ద్వారా శిక్షణ పొందుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడడం జరిగింది. ఉద్యోగం ఎక్కడ కావాలి, ఎంత జీతం కావాలి, ఉద్యోగం లోకల్ లో చేయగలరా, లోకల్‌గా ఉద్యోగం దొరకని పక్షంలో బెంగుళూరు, హైదరాబాదు, చెన్నై వంటి నగరాలలో పనిచేయగలరా అని జిల్లా కలెక్టర్ అడిగారు. అందుకు సమాధానంగా వారు ఉద్యోగ అవకాశం కల్పిస్తే ఎక్కడ ైకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజ్ కుమార్, అనంతపురం రూరల్ తహసీల్దార్ హరిబాబు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని బోడాయి పల్లి, వెలమకూరు, ఆలూరు గ్రామాలలో శుక్రవారం గ్రామ సభలు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. మొదటగా గ్రామ సభలకు విచ్చేసిన ప్రజ లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సభలో విన్న వించుకున్న ప్రతి సమస్యను సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.